


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 26 జనవరి 2026


# భూ రికార్డులపై భరోసా !

## సర్వేయర్‌లకు మంత్రి పొంగిలేటి సూచన




-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-ధరణి అవకతవకలపై రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్

-విడతల వారీగా భూ సర్వే పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం

-నాంపల్లి అగ్ని ప్రమాదంలో చనిపోయిన బాధితులకు 5 లక్షల రూపాయల పరిహారం

-శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు కలెక్టరేట్ లో ధృవీకరణ పత్రాలను అందజేసిన మంత్రి పొంగులేటి








**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భూ రికార్డులపై రైతులకు, భూ యజమానులకు భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలని రాష్ట్ర రెవెన న్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగు లేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేసి, రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రవేశపెట్టామని అన్నారు. భూ భారతి చట్టం నియమ, నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర సర్వేయర్ లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి, అందులో అత్యుత్తమ విధానాన్ని అవలంభించి సర్వేయర్ లను ప్రవేశపెట్టామని అన్నారు. సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేశామని అన్నారు. రెండవ విడతలో మిగిలిన అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని, నేడు మన ఖమ్మం జిల్లాలో అర్హత సంపాదించిన 47 మంది అభ్యర్థులకు నేడు లైసెన్సులు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు. భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి పంపిణీ చేస్తున్నామని

2లో

# ఏదులాపురానికి 'ఆదర్శ' హంగులు

-రూ. 1.32 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం

-ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు

-లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రాధాన్యం







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని వసతులతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పట్టణంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

### మౌలిక వసతులే లక్ష్యం

పట్టణంలోని వివిధ వార్డుల్లో సుమారు రూ. 1.32 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. చైతన్య నగర్, ఆర్?ఎస్? నగర్, కేబీఆర్ నగర్, తెల్దారుపల్లి ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లలో ఏదులాపురం పరిధిలో రూ. 57 కోట్లతో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు వెల్లడించారు. జంక్షన్ల అభివృద్ధి ద్వారా పట్టణ ముఖచిత్రాన్ని మారుస్తామని భరోసా ఇచ్చారు.

### ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్లు

పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. "ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రాజకీయాలకు తావులేకుండా, కేవలం అర్హతే ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు వివరించారు.

### మహిళా సాధికారతకు ప్రాధాన్యం

'ఇందిరా మహిళా శక్తి'లో భాగంగా ఆర్?ఎస్? నగర్‌లో 37 మంది ముస్లిం మైనారిటీ మహిళలకు మంత్రి కుట్టు మిషన్లను అందజేశారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల సంక్షేమం కోసం గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచినట్లు గుర్తుచేశారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదల జీవన ప్రమాణాలను పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏదులాపురాన్ని రోడ్లు, డ్రైన్లు, పార్కులతో కూడిన 'రోల్ మోడల్' పట్టణంగా మార్చే బాధ్యతను తానే తీసుకుంటున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు.

# మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులుగా పోటీ చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి మీ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ల గా పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నుండి నాయకులు కార్యకర్తలు మీ మీ శాసనసభ సభ్యులకు,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు,జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో తమ దరఖాస్తులను అందించవచ్చని తెలియజేశారు. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదని ఆసక్తి కలిగిన నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా,శాస్త్రీయబద్ధంగా ఉంటుందని తెలిపారు. ఏమైనా సలహాలు సందేహాలు ఉంటే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# భూ రికార్డులపై భరోసా ! సర్వేయర్‌లకు మంత్రి పొంగిలేటి సూచన

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

మొదటిపేజీ తరువాయి

అన్నారు. నక్షా లేని 5 గ్రామాలలో పైలట్ సర్వే నిర్వహించామని, ఇందులో మన జిల్లాలోని ములుగుమాడు గ్రామం కూడా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలు లేని 413 గ్రామాలలో సర్వే పనులు మొదటి విడత క్రింద చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి లైసెన్స్ సర్వేయర్లు ద్వారా సర్వే చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. భూ సర్వేను విడతల వారీగా పూర్తి చేసి భూముల మ్యాప్ తో కలిసి భూ దార్ నెంబర్ లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్ లు నిష్పక్షపాతంగా ఉపయోగపడతారని అన్నారు. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో ఫోరెన్సిక్ ఆడిట్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని, ఈ ఫోరెన్సిక్ ఆడిట్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు, పేదలకు ప్రభుత్వానికి చెందాల్సిన ఒక ఇంచు భూమి కూడా అక్రమార్కులకు చెందకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం అధికారం కలెక్టర్ కు మాత్రమే పరిమితం చేయకుండా డి సెంట్రలైజ్డ్ ద్వారా చాలా వరకు సమస్యలు నేడు వేగంగా పరిష్కారం అవుతున్నాయి. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ఫీజు అంశంలో భూ భారతి ద్వారా స్కామ్ జరిగినట్లు ప్రజలను తప్పుదోవ పట్టించారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ధరణిలో ఉండే లొసుగులు కారణంగా రిజిస్ట్రేషన్ లో 3 కోట్ల 90 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని, సంబంధిత దోషులపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేసేందుకు చర్యలు చేపట్టామని భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను మరిచిపోయి నేడు అధికారంలో ఉన్న వారి పై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం చూస్తే నవ్వు వస్తుందని అన్నారు. నాంపల్లి ఫర్నిచర్ షాప్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లలు, ముగ్గురు పెద్దలు చనిపోయినట్లు తన దృష్టికి వచ్చిందని, ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నామని, ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు చనిపోయిన ప్రతి వ్యక్తికి 5 లక్షలు చొప్పున పరిహారం ప్రభుత్వం తరపున అందిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అగ్నిప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టే చర్యలు తీసుకుంటుందని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. లివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తి స్థాయిలో నాశనం చేశారని, మన ప్రజా ప్రభుత్వం విఆర్ఓ, విఆర్ఏ లను మరొకసారి గ్రామ పరిపాలన అధికారులుగా రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకొని వచ్చామని, వీరికి అదనంగా లైసెన్స్ సర్వేయర్ లను ప్రవేశ పెట్టామని అన్నారు. సర్వేయర్లుగా సర్టిఫికెట్లు పొందిన ప్రతి ఒక్కరు వారి విధులను పక్కాగా నిర్వహిస్తూ పేద రైతులకు భద్రత కల్పించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14, 2025న భూ భారతి చట్టం అమలులోకి తీసుకొని వచ్చారని తెలిపారు. రికార్డు సమయంలో భూ భారతి చట్టం నియమాలు కూడా రూపొందించారని, సెక్షన్ 9 ప్రకారం సర్వే సమస్యల పరిష్కారం కోసం భూ దార్ జారీ చేయడం, మ్యాప్ రూపకల్పన పొందుపర్చారని, దీని కోసం మండల సర్వేయర్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్ లు పని







చేస్తారని అన్నారు. మొదటి విడతగా మన ఖమ్మం జిల్లాకు చెందిన 587 మంది అభ్యర్థులు శిక్షణ ఇవ్వగా ఉత్తీర్ణత సాధించిన 300 మంది సర్వేయర్ లకు లైసెన్సులు అందజేసి మండలాల వారీగా కేటాయింపులు చేశామని, రెండవ విడత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మరో 47 మంది సర్వేయర్ లకు లైసెన్సు అందజేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు క్రింద నక్షా లేని ములుగు మాడు గ్రామాలలో ఆధునిక సర్వే సామాగ్రి వినియోగిస్తూ సర్వే నిర్వహించామని అన్నారు. అనంతరం 21 మండలాల సర్వేయర్లకు ల్యాప్ టాప్ లు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాజేందర్, ఆర్టీఐ మెంబర్ వెంకన్న, వివి పాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ, తహసీల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలి..

**-క్రీడా స్ఫూర్తితో ఆడుతూ ముందుకు సాగండి..**

**-ఖమ్మం గడ్డపై ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి -మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం..**

**-ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి.జీ.ఎన్. ఆర్. క్రీడా మైదానంలో తమిళనాడు వర్సెస్ ఉత్తరప్రదేశ్ జట్లను టాస్ వేసి పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్.**

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : క్రీడా స్ఫూర్తితో ఆడి ముందుకు సాగుతూ.. మీరంతా మరో మిథాలీ రాజ్ కావాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు.. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ సీనియర్ మహిళ టి 20 జాతీయస్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని వారన్నారు.





తొలుత క్రీడాకారుల పరిచయ వేదిక అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాట్లాడారు. ఖమ్మం జిల్లా ఉద్యమాలు, కళాకారులు, క్రీడాకారులకు నిలయమని, ఖమ్మం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని తమ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతుందని వారన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ స్థాయి క్రీడాకారుల నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శింపచేశారని, ఏ డబ్ల్యూ టీ 20 సి ఏ, ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కోచ్, నిర్వాహకులు మహమ్మద్ మతీన్ సారథ్యంలో జాతీయస్థాయి మహిళా క్రికెట్ పోటీలు ఖమ్మం గడ్డపై జరపడం హర్షనీయమని వారన్నారు.. పలు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడపై ఉన్న మక్కువతో జాతీయస్థాయిలో తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఇక్కడి వరకు రావడం సాధారణ విషయం కాదని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఇండియా తరపున రిప్రజెంట్ చేసే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు, ఈటోర్నమెంట్ నిర్వహణలో ముందుకు వచ్చిన ప్రతి దాతలకు, రాజస్థాన్ మార్బుల్స్, ఇతర దాతలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ క్రికెట్ క్రీడలో ప్రతి ఒక్కరు మరో మిథాలీ రాజ్ కావాలని ఆ దిశగా తమ క్రీడా పటిమను చూపాలని వారు కోరారు. తొలుత జాతీయ గీతంతో క్రీడ పోటీల నిర్వహణ ప్రారంభం కాగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకొని టాస్ వేయగా తమిళనాడు వర్సెస్ ఉత్తరప్రదేశ్ జట్లలో టాస్ గెలిచిన ఉత్తరప్రదేశ్ జట్టు బ్యాటింగ్ ను ఎంచుకుంది. తమిళనాడు జట్టుపై ఉత్తరప్రదేశ్ జట్టు విజయం సాధించింది. నాలుగు కెమెరాలతో డి ఎన్ బి న్యూస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారాలు జరిగాయి. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ మహిళా నాయకురాలు సుగుణ, రాజస్థాన్ మార్బుల్స్ అధినేత గుజ్జర్ బావర్ జి, నిర్వాహకులు ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఆలిండియాటి 20 ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ సందీప్ ఆర్య, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు చోటేబాబా, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్







చక్రవర్తి, అఫీషియల్ అంపైర్స్ నైనా, ప్రియా, సంస్కృతి, సయ్యద్ పైసల్ అహ్మద్, సీనియర్ జర్నలిస్టు షేక్ జానీపాషా, టి డ బ్ల్యూ జె ఎ ఫ్ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవ్, ఖమ్మం జిల్లా కెమెరామెన్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఫయాజ్, గణేష్, ఉపాధ్యక్షులు అర్షద్, కోశాధికారి యూసఫ్, పవన్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ రిప్రజెంటీవ్స్ పోరాటాలకు అండగా ఉంటా ఏనుగుల రాకేష్ రెడ్డి

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



నగరంలోని పెవిలియన్ గ్రౌండ్స్‌లో మెడికల్ రిప్రజెంటీవ్స్ యూనియన్ టీఎంఎస్ఆర్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ రిప్రజెంటీవ్స్ వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు–పోరాటాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. క్రికెట్ వంటి క్రీడలు మానసిక ఆనందాన్ని, ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ఉద్యోగ ఒత్తిడిని తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రోజువారీ పని గంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచే ఆలోచన వల్ల ప్రైవేటు ఉద్యోగస్తులు మరింత ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా మెడికల్ రిప్రజెంటీవ్స్ యూనియన్ చేపట్టే ఏ పోరాటమైనా తాను భాగస్వామిగా ఉంటానని, వారి హక్కుల కోసం కచ్చితంగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామస్వామి, డాక్టర్ గోపగాని సురేందర్, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ వెంకటలాల్‌తో పాటు యూనియన్ సభ్యులు యాసీన్, రాజేష్, సంపత్ పోతగాని పుల్లారావు,హరీష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–





మాఘ శుద్ధ సప్తమి(రథసప్తమి)సూర్య జయంతి పర్వదిన శుభ సందర్భంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకున్న ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రాతః కాల అర్చనలు అనంతరం ఉదయం10 గంటల నుండి లోకబాంధవుడు, ప్రత్యక్ష నారాయణుడు అయిన సూర్య భగవానుని ప్రీతిగా పంచ సూక్తములు మరియు మహా సౌరపఠనతో భక్తుల సమక్షంలో సూర్య భగవానునికి పొంగలి తయారు చేసి నివేదించారు. సామూహికముగా భక్తలోక జనక్షేమార్ధం సూర్యభగవానుని మూల మంత్రం హోమం అర్చకులు,వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ భూమిపై జీవరాశులు సుభిక్షంగా మనగలుగుతున్నారంటే అందుకు కారణం సూర్య భగవానుడే అని అన్నారు. ఈ కారణంగానే భానుడిని కనిపించే దేవుడు అని అంటారని హిందూ సంప్రదాయం ప్రకారం సూర్యోదయమునకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ముఖ్యంగా భక్తులు రథసప్తమి(సూర్య జయంతి)రోజు ఎక్కువగా సూర్యున్ని పూజిస్తారని మాఘమాస శుక్లపక్షం సప్తమి తిథినాడు ఈ పర్వదినం వస్తుందని దీనినే రథసప్తమి అని కూడా అంటారని తెలిపారు. సూర్యుడు ఈరోజు నుండే ఏడు గుర్రాలపై రథం దక్షిణాయనం ముగించి పూర్వోత్తర దిశగా ప్రయాణం సాగిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. మాఘసప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలం గా పరిగణిస్తారని ప్రతిరోజు సూర్య దేవుని ప్రార్థించిన వారికి ఆత్మ పీడలు, ఆరోగ్య బాధలు ఉండవని తెలిపారు.

అనంతరం సూర్యప్రభ వాహనంపై గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్ర సాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు దంపతులు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ దేవశర్మ పర్యవేక్షించారు. ప్రధాన అర్చకులు ఉప్పల రాజీవ్ శర్మ దంపతులు దేవస్థానం పక్షాన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వేదపండితులు,సిబ్బంది, భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

## నా భారత దేశం - నా ఓటు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత రెండురోజుల నుండి 16వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని తహశీల్దార్ నారపోవు అరుణ నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. లింగగూడెం గ్రామపంచాయతీ పరిధిలోనే బసాపురం గ్రామం నుండి మండల కేంద్రశీ వరకు ఓటరు దినోత్సవం సంబంధించిన పోస్టర్ ను అధికారులు చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. రాజధికారం మార్చే ఓటు విలువ గురించి వివరిస్తు,నా భారత దేశం నా ఓటు అనే నినాదం తో ప్రచారం చేసారు. గత రెండు రోజుల నుండే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు దినోత్సవం కార్యక్రమంలో ఓటు విలువ పై ప్రజలకు అవగాహన చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాము,ఆర్ ఐ లు రమేష్,నరేష్, ఏఎస్ఓ తిరుపతిరావు, జిపిఓస్ గురుమూర్తి,శ్రీనివసరావు, హేమవతి,హానిఫ్భా, అనంతు రెవిన్యూ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

## ఓటు ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ గుర్తించాలి

**–16వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా మధిర మండల తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

మధిర, సూర్య మేజర్ న్యూస్:




ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని మధిర మండల తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం 16వ జాతీయ వాటర్ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు మరియు పురప్రముఖులతో భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఎంఈఓ ప్రభాకర్ డిప్యూటీ తాసిల్దార్ మెప్మా సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ ఆశావాహుల దరఖాస్తుల వెల్లువ...

వైరా రూరల్ (సూర్య న్యూస్):–



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల బరిలో పోటీ చేసేందుకు టిఆర్ఎస్ ఆశావాహులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు ఆదివారం వైరా మునిసిపల్ ఎన్నికల కార్యాలయాన్ని మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ ప్రారంభించారు అనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్న అభ్యర్థులను దరఖాస్తు చేసుకోమనగా సుమారు 20 వార్డులకు గాను 63 దరఖాస్తులు అందినట్లు తెలిపారు ఆశావహులు స్థానిక పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు వనమా విశ్వేశ్వర రావు పట్టణ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి నూకల వాసు కామినేని శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ మోరంపూడి ప్రసాద్ కొత్త వెంకటేశ్వరరావు వాసంగలపాటి శివ కారుకొండ బోస్ వల్లపు రాము భానోత్ కృష్ణ అప్పం సురేష్ మేదరమెట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన వారికే టికెట్లు...!

- పైరవీలకు తావులేదు.. వారసత్వానికి చోటులేదు
- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది
- శివరాత్రి లోపే ఎన్నికల ప్రక్రియ పూర్తి!
- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



“మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుంది.. మనమంతా సిద్ధం కావాలి. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయమే తుది నిర్ణయం. పైరవీలకు ఇక్కడ తావులేదు. జనం కోరుకునే వ్యక్తికే బి–ఫామ్ అందుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వార్డుల నుంచి తరలివచ్చిన పార్టీ ఇంచార్జిలు, ముఖ్య నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

**సర్వేల ఆధారంగానే ఎంపిక**

టికెట్ల కేటాయింపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. “వారసత్వ రాజకీయాలకు నా వద్ద చోటు లేదు. నా రక్తసంబంధీకులకు ఎవరికీ టికెట్లు ఇవ్వను. ఇప్పటికే రెండు మూడు బృందాలతో క్షేత్రస్థాయిలో సర్వేలు చేయిస్తున్నాం. ప్రజలు ఎవరినైతే ఆదరిస్తారో, ఎవరికైతే గెలిచే సత్తా ఉందో వారికే అవకాశం దక్కుతుంది. ఓటర్ల మనసు గెలుచుకున్న వారే అభ్యర్థులుగా బరిలోకి దిగుతారు” అని పేర్కొన్నారు.

**రెచ్చగొడితే మోసపోవద్దు**

పార్టీలో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, అసంతృప్తితో ఇతర పార్టీల వైపు చూడవద్దని మంత్రి సూచించారు. “అధికారంలో ఉన్నాం కాబట్టి అందరికీ ఏదో ఒక రూపంలో సముచిత స్థానం కల్పిస్తాం. కొందరిని కో–ఆప్షన్ సభ్యులుగా, మరికొందరికి నామినేటెడ్ పదవుల ద్వారా గౌరవిస్తాం. పార్టీని కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఎవరైనా రెచ్చగొడితే మోసపోవద్దు. అటువంటి వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది” అని హెచ్చరించారు.

**మోడల్ మున్సిపాలిటీగా చేయడమే లక్ష్యం**

ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే తన లక్ష్యమని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 15న శివరాత్రి లోపు ఎన్నికలు, కౌంటింగ్, ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలే నా బలం “మీరు నా కళ్ళు, చెవుల వంటి వారు. మీ కష్టమే నాకు గౌరవం. నేను ఎప్పుడూ కార్యకర్తలను విస్మరించను. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండే వారికే నా మద్దతు ఉంటుంది” అని మంత్రి పొంగులేటి ఉద్ఘాటించారు. అనంతరం ఒక్కో వార్డు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నికరంగా పోరాడేది డబ్ల్యూజేఐ (WJI) మాత్రమే

-సమస్యలపై గల్లీ నుండి డిల్లీ వరకు పోరాటం
-డబ్ల్యూజేఐ ఖమ్మం సన్నాహక సమావేశంలో ఎన్.ఎస్ రావు
-ఏకగ్రీవంగా ఖమ్మం జిల్లా "అడ్ హాక్ " కమిటీ ఎన్నిక

**ఖమ్మం (సూర్య బ్యూరో):**









భారతదేశంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, వృత్తిపరమైన గౌరవం కోసం నికరంగా పోరాడుతోంది 'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ... WJIµ (దీమీ అనుబంధం) మాత్రమేనని యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చీ.ా రావు అన్నారు. జర్నలిజంలో జాతీయవాద దృక్పథాన్ని, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వృత్తిలో జర్నలిస్టులను ప్రోత్సహిస్తూ ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వడమే కాకుండా సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం సాగిస్తుందన్నారు. ఆదివారం ఖమ్మంలోని రామాల యం ఫంక్షన్ హాల్లో సీనియర్ జర్నలిస్ట్ M.A అన్సార్ పాషా అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. న్యూస్ ఎబ్ సైట్లలో పని చేస్తున్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని ఆందోళనలు సాగించి, సాధించిన ఘనత తమ సంఘానికే దక్కుతుందన్నారు. తమ యూనియన్ కోరిక మేరకే, కేంద్రం న్యూస్ ఎబ్ సైట్లలో పని చేస్తున్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించిందని చెప్పారు. జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వాలని కూడా WJI ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిందన్నారు. అలాగే, WJI జర్నలిస్టుల భద్రతపైకూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని చీూ రావు చెప్పారు. క్షేత్ర స్థాయిలో పని చేసే విలేకర్లపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం వుందన్నారు. వైద్యులకు తెచ్చినట్లే, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేస్తే, కఠిన శిక్షలు పడేలా "జర్నలిస్టుల రక్షణ చట్టం" తేవాలని డిమాండ్ చేశారు. . కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన మీడియా సిబ్బందిని "ఫ్రంట్ లైన్ వారియర్స్"గా గుర్తించాలని పోరాడి, చని పోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందేలా చేయడంలోWJI ముందుందని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, మీడియా సంస్థల్లో మజీథియా వేతన బోర్డు వంటి సిఫార్సులను అమలు చేయాలనని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని, కోర్టు తీర్పులను సాకుగా చూపిస్తూ కాల యాపన చేయొద్దన్నారు. ప్రస్తుత మీడియా రంగం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం, కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరగడం వంటివి జర్నలిస్టులకు పెద్ద సవాలుగా మారాయ న్నారు. వీటికి వ్యతిరేకంగా చట్ట పరమైన పోరాటం చేయడంతో పాటు, జర్నలిస్టులకు నైపుణ్య శిక్షణ (Skill Development) ఇవ్వడం ద్వారా వారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎదిగేలా WJI ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. WJI జాతీయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన నెట్వర్క్ను కలిగి వుందని, ప్రతి రాష్ట్రంలో ఈ యూమియన్ కు శాఖలు ఉన్నాయన్నారు. ఇవి నిరంతరం స్థానిక జర్నలిస్టుల సమస్యలను వింటూ, వాటి పరిష్కారానికి యాజమా న్యాలు, ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతు న్నాయని చెప్పారు. ఈ యూనియన్ ఎప్పటికప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ను నిర్వహిస్తూ, పారదర్శకమైన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఇదొక జాతీయ జర్నలిస్టుల కుటుంబమని, ఇది ఎప్పుడూ సభ్యుల ప్రయోజనాలను కాపాడుతుందని, వారి న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుందని చీూ రావు స్పష్టం చేశారు.

**ఖమ్మం జిల్లా కన్వీనర్ గా గంటెల ఆనంద్**

అనంతరం WJI ఖమ్మం జిల్లా "అడ్ హాక్" (Ad hoc) కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు గంటెల ఆనంద్ ఎన్నికయ్యారు. అలాగే, కో కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్టులు యెన్నబోయిన శ్రీనివాస రావు, హీూ అన్సార్ పాషా, చీ. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర ఎన్నికయ్యారు. సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు గోగుల నారాయణ రావు, ఖ. ప్రసాద రావు, కట్టేకోల చిన నరసయ్య, పోటు శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డుపల్లి రవీందర్ లను ఎన్నుకున్నారు. అలాగే, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ ఖ. కళ్యాణ్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ సబ్ ఎడిటర్లు, జర్నలిస్టులు, పోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

-ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం
-ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రేరణ, పునశ్చరణ తరగతులు
-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జి. జ్యోతి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు గుడి గందుల జ్యోతి పేర్కొన్నారు ఆదివారం ఖమ్మం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఖమ్మం డివిజన్ లో షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు సుమారు 179 మందికి ప్రేరణ, పునశ్చరణ తరగతులు నిర్వహించారు. ఏఎస్సీ.డి.ఓ అబ్దుల్ రవూఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రసంచాలకులు జి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రేరణ పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 10000 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ లో కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మోటివేటర్ గా హైదరాబాద్ నుండి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వసతిగృహాల సంక్షేమాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కే. మురహరి, నెల్లూరి విజయ, ఎం. కోమలి, ఆశ్ర ఉన్నిస బేగం, టి. స్టాలిన్, వై. మల్లారెడ్డి, ఎం. డి అబ్దుల్ సత్తార్, జి. వరలక్ష్మి, జి. వినోద,బి. సునీత, అనాపూన్,శ్రీనివాస్,రమేష్, నరేందర్ , బి. శ్రీనివాస్, కే. నరేష్, నాగరాజు, నాల్గవ తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

- మొపెడ్ ను ఢీ కొట్టిన లారీ.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పెనుబల్లి మండలం వియ్యం బంజర్ సత్తుపల్లి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. ఆదివారం సాయంత్రం లంకపల్లి వెళుతున్న మొపెడ్ ని సత్తుపల్లి వైపు వెళుతున్న లారీ ఢీ కొట్టి మోపెడి పై వెళ్తున్న వ్యక్తిని పది మీటర్ల దూరం ఈడ్చుకెళ్ళింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు లంకపల్లి గ్రామం సుందరయ్య కాలనీకి చెందిన దుగ్గిరాల శ్రీను( 25)గా గుర్తించారు. కోళ్ల బుట్టలు అల్లుకొని అమ్ముకొని పొట్ట పోసుకునే మృతుడు బుట్టలు ఊరురా తిరిగి అమ్ముకుని తిరిగి లంకపల్లి వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడికి భార్య అరునెలలు, రెండు సంవత్సరాల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనా స్థలానికి విఎం బంజర పోలీసులు చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

# WJI ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణ్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం ఖమ్మంలో సీనియర్ జర్నలిస్ట్ M.A అన్సార్ పాషా అధ్యక్షతన జరిగిన యూనియన్ సన్నాహక సమావే శానికి రాష్ట్ర కార్యదర్శి N.S రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఖమ్మం జిల్లా అడ్ హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య కార్మికునికి మోటర్ రిక్షా వితరణ..

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరాలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి డైమండ్ క్లబ్,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన రిక్షా కార్మికుడు మిట్టపల్లి దామోదర్ కుటుంబానికి జీవనోపాధికై మోటార్ రిక్షా ని వితరణగా అందించారు..ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు (వాసు) , వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ వైరా మండల అధ్యక్షుడు మిట్టపల్లి. కిరణ్ కుమార్ వాసవి డైమండ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినేపల్లిరవి,కొల్లా రాంబాబు, నూకల ప్రసాద రావు, గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నరసింహారావు, మిట్టపల్లి జగన్ మోహన్ రావు, రంగా సింహాద్రి,కొప్పురావూరి శబరినాథ్ రఘువీర్, అవినాష్, గజ్జలభాస్కర్, గ్రందే విశ్వేశ్వరరావు, బోనగిరి సతీష్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొణతాలపల్లి వెంకట సుజిత్, ఉడత శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీ మహాలక్ష్మి , ప్రధాన కార్యదర్శి రాయలఅన్నపూర్ణ, కోశాధికారి మిట్టపల్లి సుధారాణి, సుగ్గల మాధవి, రాయల రోజా, వెచ్చ.మంగతయారు, మౌనిక, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం**
**-ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రేరణ, పునశ్చరణ తరగతులు,-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జి. జ్యోతి**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు గుడి గందుల జ్యోతి పేర్కొన్నారు ఆదివారం ఖమ్మం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఖమ్మం డివిజన్ లో షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు సుమారు 179 మందికి ప్రేరణ, పునశ్చరణ తరగతులు నిర్వహించారు. ఏఎస్సీ.డి.ఓ అబ్దుల్ రవూఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రసంచాలకులు జి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రేరణ పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 10000 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ లో కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మోటివేటర్ గా హైదరాబాద్ నుండి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వసతిగృహాల సంక్షేమాధికారుల



సంఘం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కే. మురహరి, నెల్లూరి విజయ, ఎం. కోమలి, ఆశ్ర ఉన్నిస బేగం, టి. స్టాలిన్, వై. మల్లారెడ్డి, ఎం. డి అబ్దుల్ సత్తార్, జి. వరలక్ష్మి, జి. వినోద,బి. సునీత, అనాపూన్,శ్రీనివాస్,రమేష్, నరేందర్ , బి. శ్రీనివాస్, కే. నరేష్, నాగరాజు, నాల్గవ తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విహే క్యాంపస్ , గురుదక్షిణ ఫౌండేషన్ , శ్రీ రామకృష్ణ విద్యాలయం లను సందర్శించిన సిఎస్ఆర్ సుమ్మిట్ బృందం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భద్రాచలం ప్రయాణంలో భాగంగా మార్గమధ్యంలో ఖమ్మంలో సిఎస్ఆర్ సుమ్మిట్ బృందానికి శ్రీ దేవకీ వాసుదేవరావు ఖమ్మం విభాగ్ అధ్యక్షులు , శ్రీ సరస్వతి విద్యాపీఠం వ్యవస్థాపకులు , వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (విహే) మరియు దేవకీ ఫౌండేషన్ ఆతిథ్యం అందించారు. దక్షిణ భారతదేశంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తున్న సౌత్ ఇండియా 'ం సిఎస్ఆర్ సుమ్మిట్ ఆధ్వర్యంలో , 2026 జనవరి 27న భద్రాచలంలో టైనీలూప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది . ఈ కార్యక్రమంలో విద్య , ఆరోగ్యం , జీవనోపాధి , స్థిరత్వం (సూస్తాయినాబిలిటీ) వంటి సమాజాభివృద్ధికి కీలకమైన అంశాలపై విస్తృత చర్చలు జరగనున్నాయి . ఈ సందర్భంగా సౌత్ ఇండియా 'ం సిఎస్ఆర్ సుమ్మిట్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ ముత్యాపు , వల్లాల సుమంత్ , వినీల్ వారి బృందం విహే క్యాంపస్ , గురుదక్షిణ ఫౌండేషన్ , శ్రీ రామకృష్ణ విద్యాలయంలను సందర్శించారు . శ్రీ రామకృష్ణ విద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దేవకీ వాసుదేవరావు డా.అన్నదానం సుబ్రహ్మణ్యం సిఎస్ఆర్ సుమ్మిట్ బృందాన్ని ఉద్దేశించి సమాజాభివృద్ధిలో



విద్య , విలువలు , సేవా భావన ప్రాధాన్యతపై ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు . ఈ సమావేశం ద్వారా సమాజాభివృద్ధి లక్ష్య సాధనలో సమిష్టి కృషి , భాగస్వామ్యం ఎంత కీలకమో స్పష్టమైంది . విద్యా , సేవా మరియు కార్పొరేట్ రంగాల మధ్య సమన్వయంతోనే స్థిరమైన సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది . ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గన్నవరపు చంద్రశేఖర్ , కరవది శ్రీనివాస్ , సుబ్బా రావు , ప్రాధానాచార్యులు , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

# జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదిలలో భౌతిక శాస్త్ర శ్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు .ఎకోస్ ఆఫ్ ది పాస్ట్,బీమ్స్ ఆఫ్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్.ఆలేటి పరంజ్యోతి,ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు,ఎస్.రమేష్. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైరా లో ఘనంగా కల్వ సుజాత జన్మదిన వేడుకలు

**-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**వైరా సూర్య ఆర్సి :--**

వైరా మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పుట్టినరోజు వేడుకలను జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు అనంతరం వైరాలోని ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వ సుజాత నిండా నూరేళ్లు నిండు జీవితాన్ని గడిపి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం కల్వ సుజాత పుట్టినరోజు సందర్భంగా 10 కేజీల కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు కొణిజర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి శ్రీనివాసరావు వాసవి క్లబ్ వైభవం వైరా అద్యక్షులు జివివి రవికుమార్ సెక్రటరీ జి చరణ్ కుమార్ ట్రెజరర్ బండారు కృష్ణారావు జిల్లా అధికారి రాయల నాగేశ్వరరావు జిల్లా బాధ్యులు తాటికొండ రాము ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మైలవరపు శ్రీనివాసరావు అనుమోలు భాస్కరరావు అనుమోలు ప్రభాకర్ రావు అనుమోలు శ్రీనివాసరావు గుండెల శరన్ చలపతిఆత్మకూరు శేషగిరిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి సింగరేణి సమీక్షకు హాజరైన

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి గంగాపురం కిషన్ రెడ్డితో కలిసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సింగరేణి సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సింగరేణి అధికారులు, కార్మిక నాయకులతో జరిగిన సమావేశానికి కేంద్ర మంత్రి హాజరుకాగా.. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి వెళ్లి మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సింగరేణి ఇన్చార్జ్ సీఎండీ కృష్ణ భాస్కర్, తదితర ఉన్నతాధికారులతో కలిసి సలహాలు, సూచనలు స్వీకరించారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాముల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఓటు యొక్క విశిష్టత ను వివరించారు. ఓటు వజ్రాయుధం అన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరసింహారావు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు,మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, రవి,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులను గుర్తించేంతవరకు పోరాటం ఆగదు

**-రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్**
**-గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలని శాసనమండలిలో మాట్లాడతా,-ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు**
**-గ్రామీణ వైద్యులకు గుర్తింపుని ఇచ్చే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతాలి**
**-డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ**
**- గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకే మహాసభ**
**-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

నిత్యం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని వెంటనే గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని తెలంగాణ అనుభవ వైద్యుల సమాఖ్య అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావే శంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు గుర్తింపునిస్తామని మ్యానుఫ్యాస్తాలో పెట్టి ఇప్పటికే మూడో సంవత్సరం నడుస్తోందని ఆర్ఎంపీలకు గుర్తింపు నిచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అలాగే ఆర్ఎంపీ,పి.ఎం.పిలకు ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వామ్యం కల్పిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. గ్రామీణ వైద్యులకు గుర్తింపుని ఇచ్చేందుకు కృషి చేస్తా ఆర్.ఎం.పి పిఎంపీలకు ప్రభుత్వంతో మాట్లాడి







గుర్తింపుని ఇచ్చేందుకు కృషి చేస్తానని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. గ్రామీణ వైద్యుల సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు బడ్జెట్లో నిధులు కేటాయించి సర్టిఫికెట్లు అందజేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్ఎంపిలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చే విషయమై శాసనమండలిలో మాట్లాడతా ఆర్ఎంపీల శిక్షణ విషయంలో ప్రభుత్వం త్వరలో చూపి వారికి పూర్తిస్థాయి బడ్జెట్ కేటాయించి వారి వృత్తి పరిరక్షణ కొరకు భద్రత కల్పించాలని ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఈ విషయంపై శాసనమండలిలో గ్రామీణ వైద్యుల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తానన్నారు. గ్రామీణ వైద్యుల వృత్తి పరిరక్షణ కొరకే మహాసభ గ్రామీణ వైద్యుల వృత్తి పరిరక్షణ కొరకు ఖమ్మంలో మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఈ మహాసభలో గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలని, పూర్తిస్థాయి శిక్షణ ప్రభుత్వం ఇవ్వాలని,దానికి సంబంధించిన బడ్జెట్ కేటాయించాలనే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,తెలంగాణ అనుభవ వైద్యుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం మోహన్,నాయకులు తన్నీరు సత్యనారాయణ, లెక్కల నగేష్,శంకరయ్య, రంగు రవీంద్రాచారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, ఉపాధ్యక్షులు ఎన్.మణికుమార్ నారపోగు సుదర్శన్,గరిడేపల్లి వెంకటరామయ్య,దొడ్డ









పోట్రాజు,ప్రముఖ న్యాయవాది మేకల సుగుణ రావు,ఓమిని హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కే శ్రీనివాస్ రెడ్డి,స్పర్శ హాస్పిటల్ మేనేజర్ కాకి భాస్కర్,ఎండి వై పాషా,దాసరి శ్రీనివాసరావు, భాస్కర్, రాములు,నరసింహారావు, ఎండి మహమూద్,చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంఘం సేవలను విస్తృతం చేయాలి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేస్తూ, సభ్యులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, ఎంఎల్సీ తాతా మధు అన్నారు. కమ్మ మహాజన సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘం స్థాపన లక్ష్యాలకు అనుగుణంగా సేవా దృక్పథంతో ముందుకు సాగితేనే సమాజంలో మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సంఘం చేపట్టిన విద్య, వైద్య, సామాజిక సహాయ కార్యక్రమాలు సభ్యుల్లో విశ్వాసాన్ని పెంచాయని తెలిపారు. భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతం చేయాలంటే సభ్యుల ఐక్యతతో పాటు చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, సభ్యుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి సభ్యునికి హెల్త్ కార్డులు అందించి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. యువతను సంఘ కార్యకలాపాల్లో చురుకుగా భాగస్వాములుగా చేయాలని, మహిళల పాత్రను మరింత పెంచితే సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సంఘం చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యదర్శి చావా రాము గత ఏడాది కాలంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై సభకు సమగ్ర నివేదికను సమర్పించారు. విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు, సామాజిక సమస్యలపై సంఘం స్పందించిన సందర్భాలను వివరించారు. ఈ కార్యక్రమాలకు సభ్యుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం ఇస్తూ సభ్యుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రతి సభ్యునికి హెల్త్ కార్డులు అందించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే యువత, మహిళలను సంఘ కార్యకలాపాల్లో మరింత చురుకుగా భాగస్వాములుగా చేయాలని





నిర్ణయించారు. సంఘం బలోపేతానికి సభ్యులందరూ ఐక్యంగా, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, బండి రవికుమార్, తాళ్లూరి మురళీకృష్ణతో పాటు సంఘం పెద్దలు కాటంనేని రమేష్, మందడపు సుధాకర్, కండెపనేని రత్నాకర్, సామినేని హరిప్రసాద్, బండి మాధవరావు, నూతలపాటి నాగేశ్వరరావు, లక్ష్మయ్య, చంద్రశేఖర్, మందపల్లి జనార్దన్, చింతనిప్పు కృష్ణచైతన్య, వైవి, పాపారావు, పోటు శరత్, పొట్ల ప్రభాకర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

నాలుగేళ్ల గా ప్రేమించి, పెళ్లికి నిరాకరించిన ప్రియుడి ఇంటి ముందు యువతి ధర్నాకు దిగిన ఘటన మధిర మండలం మాటూరు గ్రామములో సంచలనం సృష్టించింది. మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన పార్షపు అనూష (26) మాటూరు గ్రామానికి చెందిన మేడిశెట్టి నరసింహారావు (29) ఇరువురు నాలుగేళ్లగా ప్రేమించుకుని కలిసి తిరిగి ప్రియుడుపెళ్లికి నిరాకరించడంతో ఆమె తన కుటుంబీకులతో కలిసి మాటూరు గ్రామంలో ప్రియుడి ఇంటి ముందు ఆందోళన చేపట్టింది. తనను భార్యగా స్వీకరించేంత వరకు కదిలేది లేదని ఆమె భీష్మించింది. సమాచారం అందుకున్న మధిర రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పోలీసులు ఎంత నచ్చచెప్పిన మేడిశెట్టి నరసింహారావు పెళ్లి చేసుకునే అంతవరకు నిరాహార దీక్ష విరమించబోమని ప్రియుని ఇంటి ముందే కూర్చుంది నరసింహారావుతో పెళ్లో, మరణించడం తేలేదాకా ధర్నాలు విరమించనని భీష్మించుకొని కూర్చుంది.

# మదర్ థెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో

## -మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల బలోపేతానికి శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం మహిళా మండల భవనం వద్ద మదర్ థెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి సీనియర్ కమ్యూనిటీ బేసిక్ రిసోర్స్ పర్సన్ (సిఆర్పి) లు ఉమా, దీవెనా పాల్గోని శిక్షణ ఇవ్వడం జరిగింది. స్వయం సహాయక సంఘాల్లో ప్రతి నెలా పొదుపులు అప్పులు బ్యాంకు రుణాలు శ్రీనిధి అప్పులు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలని అంశాలపై సుదీర్ఘంగా చెప్పడం జరిగింది. గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో కట్టుబాట్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ సంఘాల్లో పాలకవర్గ సభ్యుల విధులు బాధ్యతలపై వివరించడం జరిగింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో గ్రామాల్లోని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల నుంచి అధ్యక్షులు పాల్గోని శిక్షణ కార్యక్రమాని విజయవంతం చేశారు. అనంతరం ఏపిఎం సురేందర్ బాబు మాట్లాడుతూ...మహిళా సంఘాల సభ్యులందరూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుండాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్య,కార్యదర్శి కరుణా, కోశాధికారి కవితా సిసి లు పెరుగు మల్లయ్య, వేంకటేశ్వరరావు, నాగేశ్వరరావు,మండల మహిళా సమాఖ్య సభ్యులు మల్లెబోయిన పుష్ప,కట్టెకొల లావణ్య, మార్తి శ్రీలక్ష్మి,కవిత, పురంధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రామదాసు జయంతి ఉత్సవాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పరమభక్తుడు...కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ఆదివారం తో ముగిశాయి. వాగ్గేయకారుడు భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లో ఆయన ధ్యాన మందిరంలో ప్రతీ ఏటా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు. భాషా సాంస్కృతిక శాఖ,ఖమ్మం జిల్లా అధికార యంత్రాంగం,భద్రాచలం దేవస్థానం,భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది 23,24,25 తేదీలలో నిర్వహిం చేందుకు చర్యలు తీసుకున్నారు. కానీ ఉత్సవాల పట్ల ఇటు భద్రాచలం దేవస్థానం కానీ, అటు జిల్లా అధికారులు కానీ పట్టించుకోలేదని విమర్శలు వినవస్తున్నాయి. ముగింపు సందర్భంగా ఖమ్మం, కరీంనగర్,హైద్రాబాద్, నేలకొండపల్లి తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. మొత్తం మీద మూడు రోజుల పాటు జయంతి ఉత్సవాలను మామ అనిపించారని భక్తులు భగ్గుమంటున్నారు.

# యాదవులు రాజకీయ శక్తిగా ఎదగాలి

## క్యాలెండర్ ఆవిష్కరణ సభలో మేకల మల్లి బాబు యాదవ్ , చిలకల వెంకట నరసయ్య

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



యాదవులు తమ సాంప్రదాయమైన గొర్రెల పెంపకం వృత్తి తో పాటు హక్కులు సాధించుకోవాలంటే రాజకీయ నిర్ణేత శక్తిగా ఎదగాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , రాష్ట్ర నాయకులు లోదిగ వెంకన్న , దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు . చిత్తారు శ్రీహరి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు ఆదివారం నాడు క్యాలెండర్ లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సర్పంచ్ ఎన్నికలలో గణనీయంగా గెలిచినప్పటికీ, జనాభాపరంగా ఇంకా మెరుగైన స్థితిలో గెలవాల్సి ఉందని , రాబోయే స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకతీతంగా బీసీ ఎస్సీ ఎస్టీలు సహకారంతో యాదవులు ఐకమత్యంతో ప్రధాన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు . యాదవ ప్రముఖులు మాట్లాడుతూ బీసీ వర్గాలలో యాదవులు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నప్పటికీ , రాజకీయంగా ఎదగలేకపో తున్నామని , అందుకే గొర్రెల వృత్తి తో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు . మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా యాదవులకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని , ఇతర కుల సంఘాల మాదిరిగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల సంఘం సభ్యులకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు , పొదిల సతీష్ , పొదిలి తిరుపతిరావు , కనక బండి విజయలక్ష్మి , రాగం కోటేశ్వరరావు , సత్తి వెంకన్న , తోడేటి లింగరాజు , మురిమేకల కోటయ్య , వాకధాని కోటేశ్వరరావు , చిత్తారు సిద్దు , బొల్లి కొమరయ్య , చల్ల వెంకటేష్ , వాగదాని రాజు , రాగం బాబురావు మరియు తదితరులు పాల్గొన్నారు .

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 58వ డివిజన్

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ను పరామర్శించిన:- ముదిరాజ్ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు.

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఈరోజు 58వ డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పరితపించే మన ముదిరాజుల బంధువు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు గారు ప్రమాదవశాత్తు బైకు యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్రాక్చర్ అయిందని తెలుసుకొని వారిని పరామర్శించి, త్వరగా కోలుకోని ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ గారు, బీసీ, ఎస్సీ, ఎస్టి జేఏసీ జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు ముదిరాజ్ గారు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన బోయిన లక్ష్మణ్ ముదిరాజు గారు,, సంఘం జిల్లా కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్ గారు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పాల్గొన్న 58వ డివిజన్ ప్రముఖులు మున్నేన జగన్, ముత్యం సూర్య, దోమల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధించాలని

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





కాంగ్రెస్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధించాలని వి బి జి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆదివారం నాడు 43,44,45,49వ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా సమావేశము నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక చౌదరి మాట్లాడుతూ మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రజలకు ఉమా ఉపాధి హక్కు పంచాయతీల పాలన హక్కు తిరిగి కల్పించాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తుందని గ్రామపంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మన్ రేగ స్థానంలో తీసుకువచ్చి వికాస్ భారత్ గ్యారంటీ ఫర్ రోజు గారి అండ్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టం విబిజి రాంజీ గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూలం ప్రభావం చూపుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ చట్టం ద్వారా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చి ప్రమాదకరమైన విధానాలు మార్పులను పూర్తిగా తిరస్కరిస్తుందనిఈ సందర్భంగా వారుఅన్నారు. అదేవిధంగా గతంలో పనులకు సంబంధించిన వేతనాలు 100% కేంద్రం నుంచి వచ్చేవని ఇప్పుడు కేంద్రం 60 శాతమే భరిస్తే మిగతా 40% భారం రాష్ట్ర ప్రభుత్వమే పడుతుందని ఈ నేపథ్యంలో రాష్ట్రంపై ఆర్థిక భారంతో నిధుల కొరత నిధుల మంజూరులో జాప్యం జరిగే అవకాశం ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేసినారు ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారు ముక్తరు డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగంగా తిలక్, నరాల నరేష్, పాలపు వెంకటరమణ, గుడిపూడి జగదీష్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, కాంపటి వెంకన్న బాణాల లక్ష్మన్, ఎస ఫజల్,ఐ ఎన్ టి సి నాయకులు విప్లవ కుమార్, అనంత లక్ష్మి ఎదునుతలా ప్రభాకర్ గండం వెంకటయ్య బోపురి నరేందర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు

# సింగరేణి మండల కేంద్రంలో ఓటర్ దినోత్సవ ర్యాలీ..

## -విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు,మండల అధికారులు.. పాల్గొన్నారు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణిటకారేపల్లి జనవరి 25ఊజాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కారేపల్లి లో ఆదివారం అధికారులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు కస్తూర్బా విద్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతన ఓటర్లతో తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,నిజాయితీగా ఓటు వేస్తామని,ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతుల రమేష్ ఎస్సై బైరు గోపి,సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజు,డీడీ కృష్ణయ్య,ఆర్ఐ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోటి సంపత్‌కు అరుదైన గౌరవం

**-తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియామకం**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోదండరాం నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సంక్షేమ సంఘంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసి ప్రముఖ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు పొనుగోటి సంపత్ ను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రధానమైన ఉద్యమకారుల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిన విషయం విధితమే. వివిధ ఉద్యమకారుల సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చి వారి ఆలోచన విధానం గా నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని కోదండరాం నీ చైర్మన్గా నియమిస్తూ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం పేరుతో వేదిక ఏర్పాటు చేసి ఉద్యమకారుల జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే కోదండరాం నేతృత్వంలో అన్ని సంఘాలు కలిసి వచ్చి తమతమ అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. వారి అభిప్రాయాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేయగా కోర్ కమిటీ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అమరుల కుటుంబాలు, తొలి దశ, మలిదశ ఉద్యమకారుల అభిప్రాయాలు తెలియపరుస్తూ మరో నివేదిక అందజేయాలని, మరో కోరు కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో ముఖ్యమంత్రి మరియు కోదండరాం ఆదేశాల ప్రకారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి విద్యాసాగర్ డాక్టర్ బి విద్యాసాగర్ శనివారం కోదండరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మలి దశ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసి పొనుగోటి సంపత్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పొనుగోటి సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అయినటువంటి ఉద్యమకారులకు 250 గజాల స్థలాలు వాటి ఇంటి నిర్మాణం, ఆరోగ్య బీమా హామీలపై ప్రభుత్వం కట్టుబడి ఉందని మరి కొద్ది రోజుల్లో ప్రత్యేక ఉద్యమకారుల కుటుంబాలు ఇళ్లల్లో వెలుగులు నింపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది అన్నారు. ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం, త్యాగాలు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులవి అయితే భోగాలు కేసీఆర్ కుటుంబం అనుభవించిందని, త్యాగాలు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు అయితే భోగాలు కేసీఆర్ కుటుంబం అనుభవించిందని, మలిదశ ఉద్యమంలో 1200 పై చిలుకు విద్యార్థులు అమరులైనప్పటికీ కటిక పేదరికంలో అనుభవిస్తున్న ఆ అమరవీరుల కుటుంబాలను పరామర్శించే నాథుడు కరువయ్యాడని కానీ ఈ ప్రభుత్వంలో వారి త్యాగాల చరిత్ర నిలబెట్టే విధంగా శిలాఫలకాలు ఏర్పాటు చేసి వారి చరిత్రను రాబోయే రోజుల్లో గుర్తుండేలా పాటుపడతామన్నారు, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పలుగా చేసి పోయిన కేసీఆర్ కి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని అదే కొద్ది రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న కొన్ని వందల కోట్లను అమర్ల కుటుంబాలకు పంచడంతోపాటు తెలంగాణ భవన్ పేరు బీసీ భవన్ గా మారుస్తామని, రాబోయే పదిహేను రోజుల్లో ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్త యాత్ర చేపట్టి గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన మోసాలను ప్రజలకు వివరించే విధంగా కార్యచరణ రూపొందిస్తామని, రాబోయే కార్పొరేషన్, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పరువు కాపాడుకునేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజానీకం తెలివైనదని ఎవరికి ఎలా చెప్పాలో తెలుసన్నారు . నా పై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విద్యాసాగర్ కి కృతజ్ఞతలు తెలిపారు.







# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాసాని ఐలయ్య పోరాటాలు

**- ప్రజలకు సిపిఎం పార్టీ జెండా పరిచయం చేసింది ఐలయ్య**

**ఆయన స్పూర్తితో ప్రజా సమస్యలపై ముందుకు**

**-కొండపల్లి శ్రీధర్ సిపిఎం ఆధ్వర్యంలో ఐలయ్య వర్ధంతి**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఎం రాష్ట్ర నాయకులు, స్వర్గీయ కాసాని ఐలయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సిపిఎం పార్టీ ఎర్రజెండా ను పరిచయం చేసిన మొదటి వ్యక్తి కాసాని ఐలయ్య అని పేర్కొన్నారు. ఆనాడు ఈ ప్రాంతానికి వలస వచ్చిన ఐలయ్య సిపిఎం పార్టీని పరిచయం చేసి పేద ప్రజల పక్షాన నిరంతరం ప్రజా పోరాటాలు జరిపారని తెలిపారు.ఆయన నేతృత్వంలో పేదల కొరకు అనేక భూ పోరాటాలు నిర్వహించారని,పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నాటి ప్రభుత్వాలపై పోరాటం జరిపి పలుమార్లు జైలు జీవితం గడిపారని గుర్తు చేసారు.పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనుల పక్షాన ప్రాతినిధ్యం వహించి ముందుండి పోరాటం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించారని శ్రీధర్ తెలిపారు.రైతు,వ్యవసాయ కూలీల కు కూలీ ధర పెంచాలని పోరాడారని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కొరకు,జూలూరుపాడు మండల వ్యవసాయ మార్కెట్ సాధన కొరకు కాసాని ఐలయ్య ఎనలేని కృషి చేశారని తెలిపారు.ఆయన జరిపిన పోరాట స్పూర్తితో ప్రజా సమస్యలపై ముందుకు వెళతామని కొండపల్లి శ్రీధర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాస నరేష్,మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి,రాచబంటి కోటేశ్వరరావు, బోడ అభిమిత్ర, బొల్లి లక్ష్మయ్య,పలు గ్రామ శాఖల సభ్యులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది

**-సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదిరింది.**

**-వైరా మున్సిపాలిటీలో కలిసి పోటీ చేయనున్న సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు**

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీ ఎన్నికల గురించి గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. త్వరలో జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీల పొత్తు ఖరారైంది. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఆదివారం జరిగిన చర్చల్లో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య ఈ మేరకు అవగాహన కుదిరింది. ఆదివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో వైరా మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం), బిఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా సైనికుల్లా పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదరడంతో రానున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలు పోటాపోటీగా జరగనున్నాయి. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, కొత్త వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, దొంతబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం అటవీ శాఖలో విజయవంతంగా పూర్తైన జాతీయ పులుల లెక్కింపు కార్యక్రమం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం అటవీ శాఖ పరిధిలో గత ఆరు రోజులుగా అత్యంత క్రమశిక్షణతో నిర్వహించిన 'ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (AITE) – 2026' సర్వే శనివారంతో విజయవంతంగా ముగిసింది. జనవరి 19న ప్రారంభమైన ఈ క్షేత్రస్థాయి గణనలో అటవీ శాఖ యంత్రాంగంతో పాటు పౌర సమాజం భాగస్వాములైంది. చీ+ూం మరియు మహిళల చురుకైన పాత్ర: ఈ సర్వేలో వివిధ స్వచ్ఛంద సంస్థలు (NGOs), పర్యావరణ ప్రేమికులు మరియు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన వాలంటీర్లు పాల్గొన్నారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థులు కూడా తరలివచ్చి, అటవీ ప్రాంతాల్లోని కఠిన పరిస్థితులను అధిగమించి గణనలో పాల్గొనడం విశేషం. వన్యప్రాణుల పాదముద్రలు, సంచార ఆనవాళ్లను సేకరించడంలో NGO ప్రతినిధులు మరియు విద్యార్థినులు అటవీ శాఖకు సాంకేతిక మరియు క్షేత్రస్థాయి సహకారాన్ని అందించారు. ఐఖీూ గారి ప్రశంసలు: సర్వే ముగింపు కార్యక్రమంలో భాగంగా, పాల్గొన్న వారందరికీ ఖమ్మం జిల్లా అటవీ అధికారి (DFO) శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, IFS గారు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఐఖీూ గారు మాట్లాడుతూ: "వన్యప్రాణి సంరక్షణ అనేది కేవలం అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి పౌరుని బాధ్యత. స్వచ్ఛంద సంస్థలు (NGOs), వాలంటీర్లు మరియు మహిళా విద్యార్థులు ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనడం వారి పర్యావరణ స్పృహకు నిదర్శనం. వీరి సహకారం సర్వేను మరింత పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి తోడ్పడింది."



# సింగరేణి మండలం నుండి ఐద్వా మహాసభలకు భారీగా తరలిన మహిళలు

## పాలకులు మహిళల పట్ల చిన్న చూపు..ఐద్వా నేత ఉమావతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 25ఈఐద్వా జాతీయ మహాసభలు ఆదివారం నుండి హైదరాబాదులో ప్రారంభమయ్యాయి మహాసభ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి మహిళలు బస్సులలో తరలి వెళ్లారు.ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి,మండల అధ్యక్షురాలు సురబాక ధనమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ఐద్వా చీరలు ధరించి మహాసభకు బస్సు లో వెళ్లారు.ఈ సందర్భంగా ఐద్వానేత కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ.. మహిళా సమస్యలపై హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలలో చర్చించి పోరాట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు మహిళలను చిన్న చూపు చూస్తూ స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కేంద్రంలోని పాలకులే కారణమనిమర్శించారు. సంఘటితంగా



మహిళలు పోరాటం ద్వారానే హక్కులు సాధించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, వీరమ్మ,వజ్జా లక్ష్మి, లలిత,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# మున్యాతండా గ్రామంలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 25ఈమండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మున్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు దీంతో స్పందించిన సర్పంచ్ భూక్య లాలు పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.

# వీ.ఎస్.ఎస్. సభ్యుల కోసం ప్రణాళికాబద్ధమైన గృహ నిర్మాణానికి అటవీ శాఖ శ్రీకారం

## - ఫీల్డ్ స్థాయిలో తొలి ప్రయత్నం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

అటవీ ఆధారిత సముదాయాల సంక్షేమం దిశగా ఒక చారిత్రాత్మక అడుగుగా, వన సంరక్షణ సమితి (VSS) సభ్యుల కోసం ప్రణాళికాబద్ధమైన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అటవీ శాఖ ప్రారంభించింది. ఇది ఫీల్డ్ స్థాయిలో అటవీ శాఖ చేపట్టిన తొలి తరహా ప్రయత్నం.ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతిపాదిత వీ.ఎస్.ఎస్. గృహాల కోసం స్థల పరిశీలన (On-site inspection) మరియు శాస్త్రీయంగా లేఅవుట్ గుర్తింపు (layout marking) చేపట్టబడింది. అభివృద్ధి క్రమబద్ధంగా, సుస్థిరంగా సాగేందుకు అవసరమైన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి అటవీ రేంజ్ అధికారి (FRO) మరియు సంబంధిత ఫీల్డ్ సిబ్బంది చురుకుగా పాల్గొని, సమన్వయం, పారదర్శకత మరియు ప్రజా భాగస్వామ్యాన్ని నిర్ధారించారు.ఈ చర్య ద్వారా అటవీ శాఖ పాత్ర కేవలం అడవుల సంరక్షణకే పరిమితం కాకుండా, అటవీ ఆధారిత ప్రజల సామాజిక--ఆర్థిక అవసరాలను కూడా సమగ్రంగా తీర్చే దిశగా విస్తరించిందని అధికారులు తెలిపారు. ప్రణాళికాబద్ధమైన గృహ నిర్మాణం ద్వారా అనియంత్రిత అభివృద్ధిని నివారించి, లబ్ధిదారులకు గౌరవప్రదమైన జీవన పరిస్థితులను కల్పించడమే లక్ష్యంగా ఉంది.అటవీ సంరక్షణ మరియు ప్రజల సంక్షేమం రెండూ సమాంతరంగా ముందుకు సాగాలన్న దృఢ






సంకల్పంతో, అటవీ శాఖ ప్రజా కేంద్రిత, సుస్థిర అభివృద్ధి దిశగా తన కృషిని కొనసాగిస్తుందని పేర్కొంది.

# ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు

## మధిరలో మస్తు జోష్ గా పోటీలు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**







రెండవ విడత సీఎం కప్ పోటీల్లో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లో పలు గ్రామ క్లస్టర్లలో ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి. మధిర నియోజకవర్గం లో మధిర పట్టణం, ఎర్రుపాలెం, చింతకాని మండలం కొదుమూరు కేంద్రాల్లో మొదటి అంచె గ్రామీణ క్లస్టర్ పోటీలు నిర్వహించారు. మధిరలో జరిగిన పోటీలను జిల్లా యువజన సంక్షేమ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కమిషనర్ సంపత్, తాసిల్దారు రాళ్ల బండి రాంబాబు, ఎంఈఓ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడలు యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో 5అంచల్లో గ్రామీణ మండల అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా రాష్ట్రస్థాయిలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పోటీలు నిర్వహిస్తుందని ఇందు కొరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను గ్రామీణ క్లస్టర్ స్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించాక జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. జిల్లా స్థాయి పోటీలు అనంతరం వారిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేస్తామని, మరియు గ్రామా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి వారికి ఇంకా మెరుగైన శిక్షణ, సౌకర్యాలు కల్పించి ఒలంపిక్ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యువ క్రీడాకారుల్లో మంచి స్పందన లభిస్తుందని, జిల్లా కలెక్టర్ గారి మరియు జిల్లా అధికారుల సహకారంతోవారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోస్పోర్ట్స్ అథారిటీ అధికారి రాజ్ వీర్,ప్రజా సంబంధాల అధికారి సురేష్ , ఎస్ జి ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్ని ఫిసికల్ డైరెక్టర్లు చైతన్య రవి నరసింహారావు సైదులు,స్పోర్ట్స్ అథారిటీ కోచులు గౌస్ దీపక్ శ్రీనివాస్ సోహెల్ నిరీక్షన్, సునీల్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం

## - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్య పాల్గొన్నారు. పెనుబల్లి మండలం లంక సాగర్ గ్రామంలో కొలువైయున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకటరావు, చెక్కిలాల మోహన్ రావు, గ్రామ సర్పంచ్ మందడపు లీలావతి,మందడపు అశోక్, మొరంపూడి మధు, కోట ప్రభాకర్, చింతనిప్పు సత్యం, తాళ్లూరి శేఖర్, మొగలిపువ్వు వెంకటేశ్వరరావు, కొప్పుల గోవిందరావు, కొల్లి గోపాలరావు, మరకాల చంటి, మరకాల వెంకీ, మరకాల రాంబాబు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..